క్లుప్తంగా

స్టేడియంలో వేర్వేరుగా జిమ్ సెంటర్లు

నెహ్రూనగర్: ఎన్టీఆర్ స్టేడియంలో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా జిమ్ సెంటర్లు ఏర్పాటుకు అవసరమైన గెజిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. గత సంవత్సరం స్టేడియంలో ఖాళీగా ఉన్న 312 చదరపు మీటర్లలో రెండు ఫ్లోర్ల నిర్మాణాన్ని నగరపాలక సంస్థ చేపట్టింది. వాటిల్లో క్రీడాకారులకు ఫిట్‌నెస్ కోసం పురుషులకు, మహిళలకు వేర్వేరుగా జిమ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ప్రభుత్వానికి ప్రపోజల్ పంపారు. క్రీడాకారుల ఫిట్‌నెస్‌ను దృష్టిలో ఉంచుకుని భవనంలో జిమ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి గెజిట్ విడుదల చేశారు.

నిర్లక్ష్యంగా వాహనాలను నడిపితే చర్యలు



నెహ్రూనగర్: గుంటూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో సోమవారం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీటీసీ షేక్ కరీమ్ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కించరాదని చెప్పారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన కరపత్రాలను డ్రైవర్లకు అందజేశారు. సదస్సులో మోటారు ఇన్‌స్పెక్టర్లు రాఘవరావు, సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

కుల దూషణపై కేసు నమోదు

గుంటూరు ఈస్ట్: కులం పేరుతో దూషించిన వ్యక్తిపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. కృష్ణనగర్ 5వ లైనులో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ కాశయ్యతో పక్కనే నివాసం ఉండే చిట్యాల రవికిరణ్ గొడవపడ్డాడు. కాశయ్యను కులం పేరుతో దూషించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటనపై లాలాపేట పోలీసులు కేసు నమోదు చేశారు. సంపత్‌నగర్ 5వ లైనులో నివాసం ఉండే పి.వెంకటేష్ (23) సోమవారం షోడా బండికి విద్యుత్ చార్జింగ్ పెడుతూ ప్రమాదవశాత్తు షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పెదకాకాని: జాతీయ రహదారిపై వెళుతున్న బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీ కొన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న షేక్ రజియా మృతి చెందగా ఆమె భర్త, పిల్లలకు గాయాలయ్యాయి. పెదకాకాని పోలీసుల కథనం ప్రకారం గుంటూరుకు చెందిన షేక్ బాబర్‌కు భార్య రజియా, కుమారుడు అక్బర్, కుమార్తె సాంగినా సంతానం. షేక్ బాబర్ ఆదివారం విజయవాడలో ఉంటున్న తన చెల్లెలు ఇంటికి భార్య, పిల్లలతో స్కూటీపై బయలుదేరాడు. వారు ప్రయాణిస్తున్న స్కూటీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న పాస్టరల్ ట్రెనింగ్ సెంటర్ సమీపంలోకి చేరుకునే సరికి వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొంది. ఈ ఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న షేక్ రజియా(37)పై లారీ చక్రాలు ఎక్కి అక్కడికక్కడే మృతి చెందగా భర్త బాబర్, కుమారుడు అక్బర్, కుమార్తె సాంగినాలకు గాయాలయ్యాయి. బంధువులకు సమాచారం అందించి ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆదివారం రాత్రి పెదకాకాని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు షేక్ బాబర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌బాబు తెలిపారు. సోమవారం పోస్టుమార్టం అనంతరం రజియ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు

గుంటూరు రూరల్: ప్రతి ఇంటికి తాగునీటిని అందించటం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రూరల్ మండలం ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని తురకపాలెం గ్రామంలో రూ. 35 లక్షలతో వాటర్ పైప్‌లైన్, వాటర్ సంప్, ట్యాంక్ తదితరాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రతి ఇంటికి తాగునీటిని అందించేందుకు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డబ్బూరి సూర్యప్రకాశరావు, ఇంటూరి అంజిరెడ్డి, గ్రామ పెద్దలు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ ప్రజలు వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులున్నారు.

రఘుపతి రాఘవ రాజారాం.. పతిత పావన సీతారాం

- వాడవాడలా రామ నామం
- రామాలయాల్లో పూజలు, అన్నదానాలు
- వైభవంగా శోభాయాత్రలు



సీతారాముల అష్టోత్తర శత నామావళి నిర్వహిస్తున్న జూపూడి రంగరాజు దంపతులు



సీతారామ లక్ష్మణ, ఆంజనేయ వేషధారణలో శోభాయాత్రగా వస్తున్న జీకేఆర్ హైస్కూల్ విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టా వేడుకల్ని పురస్కరించుకుని సోమవారం అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని స్వామి వివేకానంద సెమినార్ హాలులో అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ సీతారామ, లక్ష్మణ, హనుమంతుని విగ్రహాలకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు దంపతులు అష్టోత్తర శత నామ పూజల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రాల్ని ధరించారు. జై శ్రీరామ్ నినాదాలు, భజనలు, పాటలతో అలరించడంతో పాటు టపాసులను పేల్చి సందడి చేశారు. కళాశాల అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు, గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, జూపూడి హైమావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవికుమార్, కమిటీ సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల శోభాయాత్ర

అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం జీకేఆర్ హైస్కూల్ పట్టాభిపురం, ఏటీ అగ్రహారం క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి వేషధారణలో శోభాయాత్ర నిర్వహించారు. పట్టాభిపురం మెయిన్‌రోడ్డులో సీతారాముల వేషధారణలో యాత్రగా వచ్చిన విద్యార్థులు ప్రత్యేకార్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జి. జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బాలరాముని విగ్రహ ప్రతిష్టాపనకు సంఘీభావంగా విద్యార్థిని, విద్యార్థులతో సీతారాముల వేషధారణతో నగరంలోని యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలో పెద్దసంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి.కొండారెడ్డి, ప్రిన్సిపాల్స్ జి. సుశీల, జి. శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ అయోధ్య శ్రీరాముని ప్రతిష్ట వేడుకలు

ఏఎన్‌యూ: ఎన్నో దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న అయోధ్యలోని శ్రీరాముని ఆలయం నిర్మాణం సోమవారం భక్తిశ్రద్ధలతో పూర్తి కావడం యావత్ భారతదేశ ప్రజలంతా గర్వపడాలని ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి మణికంఠ అన్నారు. విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో సోమవారం క్యాంపస్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ, పవన్, ప్రసాద్, అశోక్, రమాకాంత్, మణికంఠ, సాయి, ప్రీతం, ఆనంద గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రొఫెసర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ రాముని శోభాయాత్ర

పాత గుంటూరు: అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టా మహోత్సవాలను పురస్కరించుకుని బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్, శ్రీరామ ఉత్సవ కమిటీ సంయుక్తంగా శ్రీ రాముని శోభా యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ మండపంలో శ్రీ రామ పరివారాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, ఆలయ పూజారులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను జై శ్రీరామ నామస్మరణతో వీధులలో అంగరంగ వైభవంగా జరిపారు. డాక్టర్ కోగంటి వెంకట రంగనాయకి శ్రీరామనామ మంత్రం పారాయణ108 సార్లు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు వల్లూరు జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు. భక్తుల కోసం ఎల్ఈడీ టీవీతో శ్రీ రామ పట్టాభిషేక ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయ సభ్యులు, సుందర సత్సంగ్ సభ్యులు, ఆధ్యాత్మికవేత్త కె.వి.కోటేశ్వరరావు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు దంపతులతో శ్రీరామ పట్టాభిషేకం కనుల పండువగా జరిగింది. సీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించి, వివిధ సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాలతో అభిషేకాలు, శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సూర్యదేవర వెంకటేశ్వరరావు, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సభ్యులు బండారు సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.



అరండల్‌పేట సోమసుందరేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

■ అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఆరండల్ పేటలోని శ్రీ హంపీ పీఠ పాలిత శ్రీ గంగా మీనాక్షి సోమసుందరేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం శ్రీరాముని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన పూజారులు కుందుర్తి భాస్కరశర్మ, కుందుర్తి సుబ్రహ్మణ్యశర్మ, ధర్మకర్త ఏకా ప్రసాద్, రంగావజ్ఝల ఉమామహేశ్వరశర్మ తదితరులు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరామునికి విశేష పూజలు

పాత గుంటూరు: స్థానిక లక్ష్మీపురం త్యాగరాజ స్వామి కళా వేదికపై త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కిశోర్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రామునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వైణిక విద్వన్మణి ఏ. భారతీదేవి శిష్య బృందం పంచరత్న కీర్తనలు, రామదాసు కీర్తనలను వీణపై పలికించి, శ్రీ రామ సేవను సంగీతంతో నిర్వహించారు. అనంతరం మాధవీకృష్ణ, మృణాళిని, రమా గోపాలకృష్ణ, ఎం.వై. శేషురాణి అనేక కీర్తనలను ఆలపించి ఆహూతులను అలరించారు. సంస్థ సలహాదారు నేతి విశ్వేశ్వరరావు కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్ రాఘవరావు సౌజన్యంతో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అయోధ్య శ్రీ రామ ప్రాణ ప్రతిష్టా మహోత్సవం ప్రత్యక్ష ప్రసారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ తదితర ప్రముఖులు పాల్గొని శ్రీ రామ నామస్మరణతో తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి



లక్ష్మీపురం: వాడుక భాష వ్యాప్తి కోసం గిడుగు రామ్మూర్తి తన జీవితాన్ని ధారపోశారని, ఉత్తమ విమర్శకుడిగా, శాసన పరిశోధకుడిగా పలు సేవలందించిన ధన్యజీవి అని ప్రముఖ రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి కొనియాడారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గిడుగు రామ్మూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పరభాషా వ్యామోహంతో అమ్మ భాషను నిర్లక్ష్యం చేయడం నేరమని గిడుగు రామ్మూర్తి చాటి చెప్పారన్నారు. భాషను రక్షించుకోవడం సామాజిక అవసరమని, దేశ క్షేమానికి భాషా క్షేమం పునాది అని చాటి చెప్పిన గిడుగు వ్యావహారిక భాష కోసం తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. సాహితీ వేత్త పి.వి. రామ్‌కుమార్, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అధిక జనాభాకు విజ్ఞానం, సృజనశక్తి, సంస్కారం అందజేయ్యాలని ఉద్యమించిన గిడుగు భాష కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు.

తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరీ

స్కూటీతో పాటు బంగారు వస్తువుల అపహరణ

పెదకాకాని: గ్రామంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలు జరుగుతున్నాయి. పెదకాకాని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన పెండ్యాల శ్రీధర్ లారీ డ్యూటీకి వెళ్లాడు. గత శుక్రవారం ఆయన భార్య దుర్గ రాజమండ్రి పుట్టింటికి వెళ్ళింది. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గుర్తించిన దొంగలు తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువా తీసి అందులో ఉన్న బంగారు వస్తువులు దొంగిలించారు. ఇంటి ఆవరణలో ఉన్న స్కూటీని కూడా ఎత్తుకుపోయారు. సోమవారం ఇంటికి వచ్చిన దుర్గ తలుపులు తీసి ఉండటాన్ని గుర్తించింది. ఇంటిలోనికి వచ్చి చూసే సరికి బీరువా తెరచి అందులో ఉన్న వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. ఇంటిలో దొంగలు పడి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

అంగరంగ వైభవంగా శ్రీ రాముని శోభాయాత్ర

పాత గుంటూరు: అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టా మహోత్సవాలను పురస్కరించుకుని బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్, శ్రీరామ ఉత్సవ కమిటీ సంయుక్తంగా శ్రీ రాముని శోభా యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ మండపంలో శ్రీ రామ పరివారాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, ఆలయ పూజారులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను జై శ్రీరామ నామస్మరణతో వీధులలో అంగరంగ వైభవంగా జరిపారు. డాక్టర్ కోగంటి వెంకట రంగనాయకి శ్రీరామనామ మంత్రం పారాయణ108 సార్లు నిర్వహించారు. కార్యక్రమంలో



బృందావన్ గార్డెన్స్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు వల్లూరు జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు. భక్తుల కోసం ఎల్ఈడీ టీవీతో శ్రీ రామ పట్టాభిషేక ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయ సభ్యులు, సుందర సత్సంగ్ సభ్యులు, ఆధ్యాత్మికవేత్త కె.వి.కోటేశ్వరరావు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు దంపతులతో శ్రీరామ పట్టాభిషేకం కనుల పండువగా జరిగింది. సీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించి, వివిధ సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాలతో అభిషేకాలు, శ్రీరామ పట్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సూర్యదేవర వెంకటేశ్వరరావు, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సభ్యులు బండారు సాంబశివరావు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

'స్పందన' ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

అధికారులకు నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: స్పందనలో ప్రజల నుంచి అందే ఫిర్యాదుల్ని కేటగిరి వారీగా విభజించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని కమిషనర్ కీర్తి చేకూరి అధికారుల్ని ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతే నేరుగా పరిశీలించాలని చెప్పారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో సోమవారం స్పందన నిర్వహించారు. తొలుత గత వారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. కొన్ని విభాగాల అధికారులు ఫిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ప్రజలు తిరిగి దాన్ని రీ ఓపెన్ చేస్తున్నారని, వాటిని విభాగాధిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు. సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ఫిర్యాదీకి సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. స్పందన అర్జీల అప్‌డేట్స్‌ని ప్రత్యేకంగా విభాగాధిపతులతో ఏర్పాటు చేసిన గ్రూప్‌లో పోస్ట్ చేసి, పరిష్కారాలపై సమీక్ష చేయాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే స్పందనలో కార్యదర్శులు అందరూ వార్డ్ సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని కమిషనర్ చెప్పారు.

ప్రజల నుంచి 37 ఫిర్యాదులు

సోమవారం నిర్వహించిన స్పందనలో 37 ఫిర్యాదులు అందాయి. ఇందులో పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజినీరింగ్ విభాగానికి 17, రెవెన్యూ విభాగానికి 3, ప్రజారోగ్య విభాగానికి 5, ఉపా సెల్ విభాగానికి 1, అకౌంట్స్ విభాగానికి 1 చొప్పున అందాయి. ఫిర్యాదుల్ని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డెప్యూటీ కమిషనర్లు సీహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిటీప్లానర్ ప్రదీప్ కుమార్, సీఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డీసీపీలు, ఏసీపీలు, ఈఈలు, ఆర్‌వోలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పక్కాగా జరగాలి

నగరంలో పారిశుద్ధ్య పనులు పక్కాగా జరగాలని, ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం తన చాంబర్‌లో ప్రజారోగ్య విభాగ, ఇంజినీరింగ్ అధికారులతో నగరంలో పారిశుద్ధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమ్మె కాలంలో ఖాళీ స్థలాల్లో పడిన వ్యర్థాలు ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయని, వాటిని వెంటనే డంపింగ్ యార్డ్‌కి తరలించాలని చెప్పారు. రోడ్ల మీద వ్యర్థాలు వేసే వారికి అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. సమావేశంలో సీఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ కొండారెడ్డి, ఎస్ఎస్‌లు రాంబాబు, ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, సోమశేఖర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ రవీంద్ర నాయక్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఇటీవల మరణించిన ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగ కార్మికుల కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా డీడీలను సోమవారం కమిషనర్ చాంబర్‌లో అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రజారోగ్య కార్మికుడు కగ్గా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా రూ.5 లక్షలు అందించాల్సి ఉందన్నారు. మరణించిన నాగేశ్వరరావుకి సంబంధించి ఎఫ్ఐఆర్, పోస్ట్‌మార్టం రిపోర్ట్ ఉన్నప్పటికీ, సాధారణ మరణంగా ఫైల్ ప్రిపేర్ చేసిన ప్రజారోగ్య విభాగ సీనియర్ అసిస్టెంట్ పి.వెంకట్రావు, సూపరింటెండెంట్ పి.నమ్రత్ కుమార్‌లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.

30 నుంచి సువార్త స్వస్థత మహాసభలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

తెనాలి: క్రైస్ట్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈనెల 30, 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో తెనాలిలో సువార్త స్వస్థత మహాసభలను నిర్వహించనున్నారు. మారీసుపేట రెండు గేట్ల మధ్య గల సెయింట్‌పాల్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో సోమవారం సాయంత్రం మహాసభల వాల్‌పోస్టర్‌ను రెవరెండ్ మేకల సునీల్, బ్రదర్ కూచిపూడి ప్రేమ్‌సాగర్ ఆవిష్కరించి వివరాలను తెలియజేశారు. ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలకు సభలు ప్రారంభిస్తారని చెప్పారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో, విజయవాడ ప్రాంతంలో దైవసేవలో గుర్తింపును పొందిన క్రైస్ట్ టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్ ఇమ్మానుయేల్, సిస్టర్ నిస్సిపాల్ సువార్త సభలో వాక్య పరిచర్య చేస్తారని తెలిపారు. ప్రముఖ సంగీత గాయకులతో ప్రత్యేక స్తుతి ఆరాధన ఉంటుందన్నారు. తెనాలి, పరిసరాల్లోని క్రైస్తవులంతా పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

చేబ్రోలు: పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా తీర్చిదిద్దే విధానంలో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లను అందజేస్తున్నట్లు చేబ్రోలు ఎంఈవో-1 హెచ్‌వీ ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి హెచ్‌ఎం ఎం ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఎంఈవో-2 ఆర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.30వేల విలువైన ట్యాబ్‌లను విద్యార్థులకు అందించటం అదృష్టమన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, కొక్కిలగడ్డ కిరణ్, దాసరి రత్నరాజు జి శ్రీరెడ్డి, ఇంటూరి సాంబిరెడ్డి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశారన్నారు. నాడు - నేడు ద్వారా పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి పాఠశాలల రూపు రేఖలను మార్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



పార్టీలోకి చేరిన వారితో బలసాని

ప్రత్తిపాడు: తుమ్మలపాలెం పంచాయతీలో తెలుగు దేశం పార్టీకి చెందిన సర్పంచ్ నాగమల్లేశ్వరితో పాటు మరికొందరు పంచాయతీ కార్యవర్గ సభ్యులు సోమవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. గుంటూరు రూరల్ మండలంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులో ఉన్న వైసీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ సమక్షంలో సోమవారం రాత్రి సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరి, ఉప సర్పంచ్ మామిడి ఎమీమాలతో పాటు వార్డు సభ్యులు చల్లా మణికంఠ, పోతురాజు సామ్రాజ్యం, పోతురాజు రాజ్యలక్ష్మి, కట్టిబోయిన కోటేశ్వరమ్మ, కట్టిబోయిన లక్ష్మీనారాయణ, గుమ్మా ఇక్కయ్యలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి ఇన్‌చార్జి బలసాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీలో న్యాయం జరుగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం వైఎస్ జగన్ అండగా నిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అన్నమ్మ, తుమ్మలపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు జమ్ముల వీరభద్రరావు, కందుల గంగారావు, మామిడి పేతురు, సచివాలయాల మండల కన్వీనర్ వేలూరి లక్ష్మారెడ్డి, జొన్నకూటి వేణుబాబు, కల్లెం కోటేశ్వరరావు, దాసరి బుజ్జిబాబు, కట్టిబోయిన శివయ్య పాల్గొన్నారు.

న్యాయవాదులు కోర్టు విధులకు హాజరుకాకూడదని తీర్మానం

నెహ్రూనగర్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన భూహక్కు చట్టం -2023ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 22 నుంచి ఫిబ్రవరి 8 వరకు న్యాయవాదులు కోర్టు విధులకు హాజరుకారాదని సోమవారం జరిగిన గుంటూరు బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. బార్ అసోసియేషన్ ఫెడరేషన్ నిర్ణయం మేరకు తీర్మానించుకున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు



పోటీల్లో విజయం సాధించిన జట్టుతో అధికారులు

పెదకాకాని: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలలో నంబూరు సచివాలయం-3 జట్టు క్రికెట్ విభాగంలో విజయకేతనం ఎగురవేసింది. మండలంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో పెదకాకాని జట్టుపై నంబూరు జట్టు గెలుపొందింది. మొదట టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న పెదకాకాని జట్టుపై నంబూరు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 64 పరుగులు చేసింది. అనంతరం 65 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పెదకాకాని జట్టు 40 పరుగులకు కుప్పకూలింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన నంబూరు సచివాలయం 3 జట్టుకు పెదకాకాని మండల అభివృద్ధి అధికారి బి.వి. మల్లేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడలను నిర్వహిస్తోందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని గ్రామంలో ఉన్న క్రీడాకారులు వారి ప్రతిభను నిరూపించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పీఈటీ కొండయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గుంటూరు రూరల్: ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో తల్లీ బిడ్డలు గాయాలపాలయ్యారు. సోమవారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. దాసరిపాలేనికి చెందిన ఉప్పలూరి నాగమ్మ, ఆమె కుమార్తె స్పందన ద్విచక్రవాహనంపై నగరంలో పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో దాసరిపాలెం సమీపంలో ఒంగోలు నుంచి గుంటూరుకు వస్తున్న ఆర్టీసీ బస్సు వారిని ఢీకొంది. ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108లో జీజీహెచ్‌కి తరలించారు.